మానవ జన్మను సార్థకం చేసుకోవాలి

- తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి

భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేస్తున్న పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి

వేములవాడ టౌన్, నవంబర్ 12: మానవజన్మను ప్రతి వ్యక్తి సార్థకం చేసుకోవాలని తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి సూచించారు. రాజన్న ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాధవానంద సరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆలయంలోని ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ, 100కోట్ల జన్మలు అనుభవించిన తర్వాతనే మానవ జన్మ వస్తుందని, ఈ జన్మలో చేసే పాపపుణ్యాలు భగవంతుడు చూస్తాడన్నారు. కార్తీక మాసంలో చేసే ప్రతి పూజ సన్నిధికి చేరుతుందని, ఈ రోజు భగవంతుడిని పూజిస్తే సకల పాపాలు తొలగిపోయి పుణ్యం లభిస్తుందని అనుగ్రహభాషణం చేశారు. కార్తీక మాసంలో రాత్రి సమయంలో దేవాలయాల్లో లేదా తులసీ దగ్గర దీపాలు వెలిగించాలన్నారు. అనంతరం దేవస్థానం తరఫున ప్రచురించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈవో వినోద్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ నేత మధు రాధాకిషన్, వేదపండితులు, వేదపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కులవృత్తులను కాపాడాలి

- నాయీబ్రాహ్మణుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

వేములవాడ రూరల్: మాట్లాడుతున్న గంగుల, పక్కన మాజీ మంత్రి హరీశ్‌రావు

వేములవాడ రూరల్, నవంబర్ 12: కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాలలో రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొనేందుకు వెళ్తున్న హరీశ్‌రావును వేములవాడలోని నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు, కులవృత్తి వారు కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కులవృత్తులకు ఎంతో ప్రోత్సాహం అందించారన్నారు. సెలూన్లకు ఉచిత విద్యుత్ అందించారని గుర్తుచేశారు. కార్పొరేట్ వ్యవస్థ పట్టణాలు దాటి గ్రామీణ స్థాయికి రావడంతో కులవృత్తుల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయీబ్రాహ్మణుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కులవృత్తులను కాపాడాలనే ఉద్దేశంతో తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. రజకులు, నాయీబ్రాహ్మణుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం వారికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనంతరం నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు వేములవాడ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గడ్డం నవీన్, సంఘం నాయకులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేశ్, గంగిపల్లి చిరంజీవి, అమృతాఅనిల్, వెలిచాల శ్రీకాంత్, భూమేశ్, గడ్డం తిరుపతి, లక్ష్మణ్, నర్సింహులు, శ్రీనివాస్, రవి, మహేశ్, రాజు, శ్రీధర్, సుదర్శన్, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటాం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 12: బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తే ప్రతి కార్యకర్తనూ కడుపునపెట్టుకుని కాపాడుకుంటామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట నుంచి వేములవాడ దైవదర్శనానికి వెళ్లే క్రమంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నాయకులు అంకార పు రవి, మాట్ల మధు, అడ్డగట్ల భాస్కర్, కొయ్యాడ రమేశ్, క్యారం జగత్, పర్కపల్లి తిరుపతి, నేరెళ్ల అనిల్, కొండన్నపేట ఆంజనేయులు, కొత్త సంతోష్, తదితరులు ఉన్నారు.

వేములవాడ టౌన్: ఆలయంలో ప్రదక్షణ చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిరిసిల్ల రూరల్: హరీశ్‌రావును సన్మానిస్తున్న నాయకులు

రాజన్న సన్నిధిలో పూజలు

వేములవాడ టౌన్, నవంబర్ 12: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈవో వినోద్‌రెడ్డి, అర్చకులు ఘనస్వాగతం పలుకగా, ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా ఈవో వినోద్‌రెడ్డి వారికి స్వామి వారి శేషవస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నాయకులు ఉన్నారు.

నేడు మినీ జాబ్ మేళా

కలెక్టరేట్, నవంబర్ 12: సిరిసిల్లలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో బుధవారం మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పనాధికారి నీల రాఘవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులు ప్రముఖ ప్రైవేట్ కంపెనీ కేఎల్ టెక్నికల్ సర్వీస్‌లో వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలు కల్పించేందుకు బుధవారం సిరిసిల్ల ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు నెలకు ₹10వేల నుంచి ₹20వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రత్రాలతో జిల్లాలోని ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించే మేళాకు హాజరుకావాలని సూచించారు. వివరాల కోసం నంబర్లలో (9963357250, 9885346768) సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : VEMULAWADA
I.A.No. 644 OF 2022
IN
O.S. No. 82 OF 2015
Between:
Bontha Induja and another
...Petitioner/Plaintiffs.
and
Bontha Sunil Rao
...Respondent/Defendant no.3
NOTICE
WHEREAS the above named Petitioner/Plaintiff has made an application U/O 9 Rule 4 of C.P.C R/w sec.151 of C.P.C to this Court.
To
Bontha Sunil Rao S/o Kondal Rao, aged 35 years, Occ: Agril, all R/o H.no. 1-14, Sanugula V/o Chandurthy M/o Karimnagar District. (R3)
You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the 22nd day of Nov 2024 at 10-30 AM to show cause of against the Application, failing which the said Application will be heard and determined.
By order of the court
Sd/- GUNDA RAVI, Advocate
Vemulawada. Cell: 99630 75185.

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★ I, Aleti Srinivas, S/o. Aleti Raji Reddy (Old Name), H.No. 8-7-297/2/2, Flat No-A2, Sri Vinayaka Towers, Hanumannagar, Karimnagar Town & Dist, TS. My Name was changed to Aleti Srinivas Reddy, S/o. Aleti Raji Reddy (New Name)
NTK-335393

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సకాలంలో సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా • సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్ష

సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, నవంబర్12: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సకాలంలో పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సర్వేపై సమీక్షించారు. సర్వే వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులు, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 1,531 ఈబీ బ్లాక్‌లలో లక్షా 92వేల432 ఇండ్లలో సర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటి వరకు మొత్తం 49,918 ఇండ్లలో (26 శాతం) సర్వే పూర్తయిందని తెలిపారు. గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి మండలాల్లో సర్వే నిర్వహణలో వేగం పెంచాలని ఆదేశించారు. సమావేశంలో వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, వెంకటఉపేందర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా సర్వే చేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబర్ 12: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఎన్యుమేటర్లకు సూచించారు. మంగళవారం సిరిసిల్లలోని 17, 28వ వార్డుల్లో జరుగుతున్న సర్వేను తనిఖీ చేసి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సర్వే చేయాలన్నారు. సర్వేలో ప్రతి కుటుంబ వివరాలు సేకరించాలని సూచించారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లావణ్య, తదితరులు ఉన్నారు.

మానాల-మరిమడ్ల రోడ్డు ఘనత బీఆర్ఎస్‌దే

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి

రుద్రంగి, నవంబర్ 12: మానాల గ్రామం నుంచి గిరిజన గ్రామం మరిమడ్ల వరకు బీటీ రోడ్డు వేసిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి పేర్కొన్నారు. కోరుట్ల నుంచి మానాల మీదుగా ఎల్లారెడ్డిపేటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మానాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి తిరుపతి మాట్లాడారు. అభివృద్ధిలో వెనకబడిన మానాల గ్రామంతోపాటు గిరిజన తండాల అభివృద్ధికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ₹100కోట్లతో రోడ్లు, దవాఖానలు, పాఠశాలలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు. మానాల-మరిమడ్ల రోడ్డు నిర్మాణానికి సుమారు ₹18కోట్లతో పనులు పూర్తి చేయించి గిరిజనులకు ఇచ్చిన మాటను మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. కానీ ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు వారు అధికారులకు వినతిపత్రం ఇవ్వడంతోనే ఎల్లారెడ్డిపేటకు ఆర్టీసీ బస్సును ప్రారంభించారని చెప్పుకోవడం బాధాకరమన్నారు. మానాల, ఉమ్మడి మానాల ప్రజలు పనిచేసే వారిని గుర్తించాలని కోరారు. ఇక్కడ మాజీ వైస్‌ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులు సుందర్‌నాయక్, నాయిని రాజేశం, జూల భూమయ్య, తదితరులు ఉన్నారు.

మానాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సింగిల్ విండో డైరెక్టర్ హఠాన్మరణం

బాలరెడ్డి (ఫైల్)

కోనరావుపేట, నవంబర్ 12: శివంగాళపల్లి గ్రామంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఉప్పాల బాలరెడ్డి(58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మధ్యాహ్నం సమయంలో గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై టర్పాలిన్లు తొలగించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చి పడిపోయాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బాలరెడ్డికి భార్య భూమవ్వ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ శివంగాళ ఎల్లయ్య, గ్రామస్తులు పరామర్శించారు.

రైతు మహా పాదయాత్రకు మద్దతు

రైతు మహా పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ వేములవాడ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహారావు, నాయకులు

వేములవాడ, నవంబర్ 12: కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల చేపట్టిన రైతు మహా పాదయాత్రకు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం సంజయ్‌తో కలిసి మహా పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని, రైతుబంధు వేయాలని, అన్ని రకాల వడ్లు వెంటనే కొని బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన సమాజం

ఆర్గానిక్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రాధిక జైస్వాల్

ముస్తాబాద్, నవంబర్ 12: రానున్నకాలంలో ప్రతి రైతు ఆర్గానిక్ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రాధిక జైస్వాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాధిక జైస్వాల్ హాజరై రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు, పురుగుల మందులు కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోగాలు లేని జీవితం కోసం ప్రతి రైతు తనకున్న పొలంలో సేంద్రియ ఎరువు ద్వారా పంటలు సాగుచేయాలన్నారు. పలువురు రైతులు కోతుల బెడదతో కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేయలేకపోతున్నామని అధికారుల దృష్టికి తీసుకురాగా, అటవీశాఖ అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇక్కడ శ్రీనివాస్, ఎస్ఐ గణేశ్, లోక్‌అదాలత్ మెంబర్ ఆడెపు వేణు, జీపీ ఈవో రమేశ్, ఏఈవోలు కీర్తన, రేవతి, మౌనిక, కూర సంతోష్, మల్యాల రాజ్‌వీర్ ఉన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్/తెలంగాణ చౌక్, నవంబర్ 12: క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డీపీఎల్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవానికి ఆయన హాజరయ్యారు. విజేత జట్టు అంకం వారియర్స్‌కు ₹40వేలు, రన్నరప్ వ్యాలీ ఎలవన్ జట్టుకు ₹20వేల చెక్కు అందజేసి అభినందించారు. క్రికెట్‌కు విశ్వవ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని, క్రీడాకారులు స్ఫూర్తితో ఆడి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, దూస వినయ్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, అర్బన్ బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, మ్యాన రవి, సత్తార్, విశాల షాపింగ్‌మాల్ ప్రతినిధి నాగరాజు, తదితరులు ఉన్నారు.

పెద్దచెరువు ఆయకట్టుకు నీరందేలా చూస్తాం

ముస్తాబాద్, నవంబర్ 12: ముస్తాబాద్ పెద్దచెరువు ఆయకట్టుకు నీరందేలా చూస్తామని, అందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఈఈ అమరేందర్‌రెడ్డి ఆదేశించారు. పెద్ద చెరువులో సమృద్ధిగా నీరున్నా.. కాలువలు, తూం శిథిలావస్థకు చేరి ఆయకట్టుకు నీరు రావడం లేదని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో మండల కేంద్రానికి చెందిన కొందరు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి, ముస్తాబాద్ సబ్ డివిజన్ అధికారి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో చెరువు ఆయకట్టు, తూం, కాలువ పరిస్థితిని పరిశీలించారు. మరమ్మతుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఇక్కడ డీఈ రవికుమార్, ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

కల్లు పోసి.. సారెపెట్టి..

- బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

అమ్మవారికి బోనం సమర్పించడానికి క్యూలో నిలబడ్డ భక్తులు

వేములవాడటౌన్, నవంబర్ 12: రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మకు మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ పురవీధులగుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పూజలు చేశారు. కల్లు పోసి.. సారె పెట్టి.. అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. పాడి పంట.. పిల్లాపాపలతో సల్లంగ సూడు తల్లీ అంటూ.. అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆరుతడి పంటలపై అవగాహన

చందుర్తి, నవంబర్ 12: రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే నువ్వులు, మక్క, వేరుశనగ, శనగ, కుసుమ, పొద్దుతిరుగుడు సాగు చేయాలన్నారు. అనంతరం యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఏవో దుర్గరాజు, ఏఈవోలు యోగేశ్వర్, ప్రవీణ్, రమ్య రావేప్ ఉన్నారు.

సామాజికవేత్తకు సన్మానం

ఇల్లంతకుంట, నవంబర్ 12: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముస్కానిపేటకు చెందిన తునికి తిరుపతి (తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత, సామాజికవేత్త)ని సన్మానించారు. అనన్యయ్య విశ్వవిద్యాలయం ఉప కులాధిపతి ఆచార్య పీ వెంకటేశ్వరుళ్లు, ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతిర్మయి, రిజిస్టర్ ఆచార్య డాక్టర్ సుధాకర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తిరుపతి తెలిపారు. ఇందుకు సహకరించిన తూంకుంట శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ కళాశాలలో కల్చరల్ మీట్

రాష్ట్రస్థాయి కల్చరల్ మీట్‌లో అధ్యాపకులతో విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, నవంబర్12: జిల్లెల్లలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్‌రాం వ్యవసాయ కళాశాలలో మంగళవారం వ్యవసాయ కళాశాలల రాష్ట్రస్థాయి కల్చరల్ మీట్‌ను రాష్ట్ర కళాశాలల డీన్ ప్రొఫెసర్ జెల్ల సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. వ్యవసాయ, ఇంజినీరింగ్ కళాశాల, సైన్స్, ఫుడ్, సైన్స్‌కళాశాల నుంచి 200మంది విద్యార్థులు ఈ మీట్‌కు హాజరయ్యారు. మూడు రోజులపాటు జరిగే ఈ మీట్‌లో ప్రతిభచాటిన వారిని జాతీయ స్థాయికి ఎంపిక చేస్తామని డీన్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ కళాశాల డీన్ శ్రీదేవి, ప్రొఫెసర్లు ఉన్నారు.

దొంగ అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లోని పలు ఆలయాల్లో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం శిలాజీనగర్‌కు చెందిన పిట్టల అంజయ్య నెల క్రితం నుంచి ఎల్లారెడ్డిపేట, పోతిరెడ్డిపల్లి, బండలింగంపల్లి గ్రామంతోపాటు ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో గల ఆలయాల్లో చోరీలకు పాల్పడ్డాడు. మంగళవానం మండల కేంద్రంలోని సాయిబాబా కమాన్ వద్ద తనిఖీలు చేస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా, ఆలయాల్లో చోరీకి పాల్పడినట్టు ఒప్పుకొన్నాడు. అతడి వద్ద నుంచి రూ.1,500 నగదు, టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

నాణ్యమైన విద్యనందించాలి

వేములవాడ, నవంబర్ 12: విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని ఎంఈవో బన్నాజీ సూచించారు. మంగళవారం ఆయన పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, మధ్నాహ్న భోజనం అందించడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థుల విద్య, భోజన విషయంలో రాజీ పడవద్దన్నారు. విద్యార్థులను పోటీ పరీక్షకు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెచ్ఎం రాజారత్నం, లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, దుర్శేటి లక్ష్మీనారాయణ ఉన్నారు.

పశు వైద్యాధికారిగా రాహుల్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: మండల కేంద్రానికి నూతన పశువైద్యాధికారిగా జంపాల రాహుల్ మంగళవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు గొల్లపల్లి పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న రేణుక ఇన్‌చార్జిగా ఉండేది. పూర్తి స్థాయి అధికారిగా రాహుల్ బాధ్యతలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా పరమపదోత్సవం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా పరమపదోత్సవం ఘనంగా జరిపారు. మంగళవారం ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద పండితులు బీటుకూరి నవీన్‌చారి భగవధారాధన, దివ్య ప్రభంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

కోనరావుపేట, నవంబర్ 12: గంజాయి విక్రేతను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సుద్దాల శివారులో గల కావేరి కాటన్‌మిల్ సమీపంలో గతంలో గంజాయి కేసులో సుద్దాలకు చెందిన వడ్లూరి వెంకటేశ్, నిజామాబాద్ జిల్లా బింగల్ ఫాసిపై కేసు నమోదైంది. ఈ క్రమంలో వెంకటేశ్‌ను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న ఫాసిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఇక్కడ ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, నవంబర్ 12: విద్యతోపాటు టాస్క్, కెరీర్‌పై అందిస్తున్న శిక్షణను డిగ్రీ కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కేజీ టూ పీజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సూచించారు. కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న టాస్క్, కెరీర్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆమె హాజరై పలు సూచనలు చేశారు. ఇక్కడ కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

సర్వేకు సహకరించాలి

బోయినపల్లి, నవంబర్ 12: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కళాకారులు బృందం కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి, వేములవాడ టీమ్ లీడర్ పొత్తూరి రాజు ఆధ్వర్యంలో మంగళవారం జగ్గారావుపల్లిలో కళాప్రదర్శన చేశారు. సర్వే చేసేందుకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని ఆటాపాటల ద్వారా అవగాహన కల్పించారు.

హామీలు అమలు చేసేదాకా పోరాటం

గంభీరావుపేట, నవంబర్12: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసేదాకా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో పోరాటం చేస్తామని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావస్తున్నా.. ఎన్నికల హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఇక్కడ యూత్ నాయకులు పాపాగారి అక్షయ్, నారాయణగౌడ్, అనిల్, సాయి, గణేశ్, నవీన్, కిరణ్, తదితరులు ఉన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 12: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేసి.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు సిరిసిల్ల సుభాష్ నగర్‌లోని ఏఐటీయూసీ కార్మిక భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి, ప్రమాద బీమా రూ.25లక్షలు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26,900 చెల్లించి, కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మంచికట్ల దామోదర్, ఎనగందుల లక్ష్మణ్ ఉన్నారు.

ఇంట్లో కొండ చిలువ ప్రత్యక్షం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: మండల కేంద్రానికి చెందిన కుశయ్యగౌడ్ ఇంట్లోకి మంగళవారం కొండచిలువ వచ్చింది. సుమారు రెండు మీటర్లు పొడవున్న కొండ చిలువ కుశయ్యగౌడ్ ఇంట్లో ఓ మూలనా ఉండడంతో స్థానికుల సాయంతో బయటకు పంపించారు.